రాగం: జంఝూటి

తాళం: మిశ్రచాపు

శరణు శరణు సురేంద్ర సన్నుత

శరణు శ్రీసతి వల్లభ

శరణు రాక్షస గర్వ సంహార

శరణు వేంకట నాయక

1. కమల ధరుడును కమల మిత్రుడు

కమల శతృడు పుత్రుడు

క్రమముతో మీ కొలువు కిప్పుడు

కాచినా రెచ్చరికయా

2. అనిమిషేంద్రులు మునులు దిక్పతు

లమర కిన్నెర సిద్ధులు

ఘనతతో రంభాది కాంతలు

కాచినా రెచ్చరికయా

3. ఎన్నగల ప్రహ్లాద ముఖ్యులు

నిన్ను కొలువగ వచ్చిరి

విన్నపము వినవయ్య తిరుపతి

వేంకటాచల నాయక